జ్వాల తెలుగు న్యూస్
RNI NO: TELTEL/2023/88524
# మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
31 మార్చి 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 120

# జల గండం !

## చుక్క నీటి కోసం నగరవాసి అల్లాటం!



**మార్చిలోనే 8,500 దాటిన ట్యాంకర్ల బుకింగ్స్..**
**ఏప్రిల్‌లో 10 వేల మార్కుకు చేరువ?**
**పాతాళానికి పడిపోయిన జలమట్టం**
**ఐటీ కారిడార్‌లో ఎండిపోయిన వేలాది బోర్లు**
**బుకింగ్స్ వెల్లువ.. గంటల తరబడి నిరీక్షణ.**
**జలమండలి లోగో వాడితే జైలుకే: నకిలీ ఆపరేటర్లపై ఎండీ అశోక్ రెడ్డి సీరియస్**

**హైదరాబాద్, మార్చి 30:** భాగ్యనగరంలో వేసవి సెగలు మొదలవ్వకముందే నీటి కష్టాలు గడప తొక్కాయి. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నగరవాసులు చుక్క నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. గడిచిన నెల రోజుల్లోనే నీటి ట్యాంకర్ల డిమాండ్ అనూహ్యంగా పెరగడం గమనార్హం. ఫిబ్రవరిలో రోజుకు సగటున 5 వేల లోపు ఉన్న ట్యాంకర్ల బుకింగ్స్, మార్చి నాటికి 8,500కు చేరాయి. ఏప్రిల్, మే నెలల్లో ఈ సంఖ్య రోజుకు 10 వేలు దాటుతుందని జలమండలి అంచనా వేస్తోంది.

**ఐటీ కారిడార్‌లో బోర్ల 'గీతం'.. ఎండిపోతున్న భూగర్భం**

నగర పశ్చిమ భాగంలోని ఐటీ కారిడార్‌లో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లో 50 శాతానికి పైగా బోర్లు అడుగంటిపోయాయి.

ట్యాంకర్లే దిక్కు: పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు, హాస్టళ్లు ఇప్పుడు పూర్తిగా ట్యాంకర్ల మీదే ఆధారపడుతున్నాయి.

నిబంధనల చిక్కులు: జలమండలి నిబంధనల ప్రకారం 24 గంటలకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ బుక్ చేసుకునే వీలుండటంతో, అత్యవసర అవసరాల కోసం ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు.

అదుపులేని ప్రైవేట్ దోపిడీ.. రూ. 500 వరకు అదనపు వసూళ్లు

నీటి డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధరలను పెంచేస్తున్నారు. గతంతో పోలిస్తే ఒక్కో ట్యాంకర్‌పై రూ. 200 నుండి రూ. 500 వరకు

మిగతా 2లో

**సరిహద్దుల్లో రక్షణ.. స్వదేశంలో న్యాయపోరాటం**
**సైనికులపై ద్వంద్వ ఒత్తిడి వద్దు**
**హక్కుల కోసం ఆరాటం వద్దు..**
**అండగా నిలవడమే దేశ గౌరవం**
**న్యాయ వ్యవస్థలో సైనికులకు అగ్రపీఠం**
**సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు**

## 'రెండు యుద్ధాలు' చేయించకండి




2

దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడే సైనికులు, తమ చట్టపరమైన హక్కుల కోసం స్వదేశంలో న్యాయపోరాటం చేయాల్సి రావడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ విచారం వ్యక్తం చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన లేహ్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సైనికుల సంక్షేమం మరియు వారికి అందాల్సిన న్యాయ సదుపాయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## హింస నుంచి వికాసం వైపు

**కాంగ్రెస్ తీరుపై ధ్వజం**
**కాగితపు ఒప్పందాలతో ప్రజలకు మోసం.**
**నకిలీ వీడియోల పట్ల జాగ్రత్త**
**ఏఐ ముప్పుపై కార్యకర్తలకు మోదీ హెచ్చరిక.**
**అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం ఖాయం ప్రధాని మోదీ**

2





## కేరళలో 'కమ్యూనిస్ట్ కమల' దోస్తీ..

**శబరిమల దోపిడీపై మోదీ మౌనం వెనుక మర్మమేంటి?**
**రాహుల్ గాంధీ నిప్పులు**

2

# కల్తీపై యుద్ధం

**కల్తీని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ.**
**సన్నబియ్యం పథకంతో 86% ప్రజలకు లబ్ధి.**
**బియ్యం రీసైక్లింగ్ మాఫియా అంతం.**
**సన్నవడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్..**
**విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యం.**
**రావణుడు లేనిదే రాముడు లేడు**
**సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 30:** రాష్ట్రంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, ఆహారాన్ని కల్తీ చేసే వారిపై ఉక్కుపాదం మోపేందుకు 'హైడ్రా' (న్ణ=ూా) మరియు 'ఈగల్' తరహాలో అత్యంత శక్తివంతమైన సరికొత్త వ్యవస్థను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన, నిత్యావసరాల అక్రమ నిల్వను హత్యానేరం కంటే ఘోరమైనదిగా అభివర్ణించారు.

**నాడు 'దొడ్డు' బియ్యం.. నేడు 'సన్న' బియ్యం: మాఫియాకు చెక్!**

గత 40 ఏళ్లుగా పేదలకు దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల అది పేదల కడుపు నింపడం కంటే, రీసైక్లింగ్ మాఫియాకు వరంగా మారిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. "దొడ్డు బియ్యం తినలేక పేదలు వాటిని అమ్ముకోవడం.. మళ్ళీ అదే బియ్యం సన్నబియ్యంగా మారి మార్కెట్లోకి రావడం ఒక దందాగా మారింది. దీనిని అరికట్టడానికే మేము 'సన్నబియ్యం' పథకాన్ని తెచ్చాం." రాష్ట్రంలో 86 శాతం మందికి పైగా సన్నబియ్యం అందుతోందని,

మిగతా 2లో

# గ్యాస్ 'నల్ల' దందా...!

**సామాన్యుడిపై సిలిండర్ వాత!**
**రూ. 984 గృహ సిలిండర్.. బ్లాక్‌లో రూ. 2,000!**
**సామాన్యుడి మొర వినేదెవరూ ?**
**అధికారుల నిర్లక్ష్యమే అక్రమార్కులకు వరమా?**

2



ఓ పక్క పెరుగుతున్న ఎండలు, మరోపక్క అడుగంటిన గ్యాస్ సరఫరా.. వరంగల్ జిల్లాలో సామాన్య వినియోగదారుడు చుక్కలు చూస్తున్నాడు. సకాలంలో అందాల్సిన గ్యాస్ సిలిండర్లు అక్రమ మార్గంలో నల్లబజారుకు తరలుతుండటంతో సామాన్యుడి వంటిల్లు చిన్నబోతోంది. గ్యాస్ ఏజెన్సీల ఇష్టారాజ్యం, అధికారుల నామమాత్రపు తనిఖీలు వెరసి జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

## పొంగులేటి 'భూ' దాహం..

**రూ. 1400 కోట్ల కబ్జాకు స్కెచ్**
**కేటీఆర్ సంచలన ఆరోపణలు**
**బాధితులకు బీఆర్ఎస్ అండ**
**మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి..**
**గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం**

2



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఆయన కుమారుడు హర్షారెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గండిపేట మండలం వట్టినాగులపల్లిలో 60 ఏళ్లుగా నివాసముంటున్న సతీష్ షా కుటుంబానికి చెందిన రూ. 1,400 కోట్ల విలువైన భూమిని మంత్రి తండ్రీకొడుకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

తెలంగాణ వీరులకు అన్యాయం చేస్తే

## చరిత్ర క్షమించదు!

**ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులు ఉండేవారా?**
**"సొంత ప్రభుత్వంపై 'రాములమ్మ' గళం..**
**హామీలు నెరవేర్చకుంటే చారిత్రక తప్పిదమే**
**ఎమ్మెల్సీ విజయశాంతి నిలదీత**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఆమె తన సొంత ప్రభుత్వంపైనే విమర్శనాస్త్రాలు సంధించారు. "నాడు ఉద్యమకారులు వీధుల్లోకి వచ్చి పోరాటం చేయకపోతే.. నేడు ఈ కుర్చీల్లో ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండేవారా?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు.



2

## జల గండం

అదనంగా వసూలు చేస్తున్నారు. దూరం, అవసరాన్ని బట్టి రేట్లను నిర్ణయిస్తూ సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారు.

**జలమండలి లోగో వాడితే కఠిన చర్యలు: ఎండీ హెచ్చరిక**

కొందరు ప్రైవేట్ ఆపరేటర్లు జలమండలి అధికారిక లోగోను వాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సీరియస్ అయ్యారు. "అధికారిక లోగో, బ్రాండ్‌ను దుర్వినియోగం చేయడం నేరం. ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు.

**ప్రస్తుత నీటి సరఫరా స్థితిగతులు:**

మొత్తం ట్యాంకర్లు: 1,100 (జలమండలి పరిధిలో)
ఫిల్లింగ్ పాయింట్లు: 140 ప్రాంతాల్లో నిరంతర సరఫరా.
సూచన: ఎండలు ముదురుతున్న నేపథ్యంలో నీటిని వృథా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని అధికారులు కోరుతున్నారు

## కల్తీపై యుద్ధం

త్వరలోనే ఇది 90 శాతానికి చేరుతుందని ఆయన వివరించారు.
రైతుకు బోనస్.. పేదవాడికి పౌష్టికాహారం
కేవలం పథకాలు ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.సన్నవడ్లు పండించే రైతులకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, దీనివల్ల రైతుకు లాభం.. పేదవాడికి పౌష్టికాహారం అందుతోందని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియాకు పౌరసరఫరాల శాఖ గట్టిగా అడ్డుకట్ట వేసిందని కొనియాడారు.

**తదుపరి లక్ష్యం: విద్యార్థుల భవిష్యత్తు**

సన్నబియ్యం పంపిణీ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, తదుపరి లక్ష్యాన్ని సీఎం వివరించారు."అడిగిన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇస్తాం. మా తదుపరి లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు పౌష్టిక ఆహారం అందించడమే. వారు రేపటి తరాన్ని నిర్మించే శక్తిగా ఎదగాలి."

**వ్యవసాయంలో విప్లవం: పంట మార్పిడికి పిలుపు**

కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా, రైతులు వాణిజ్య పంటల వైపు మళ్లాలని రేవంత్ రెడ్డి సూచించారు. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని ఆదేశించారు.
రాజకీయ 'రావణ' కామెంట్స్: "కేసీఆర్ నిర్బంధంలో ఉన్నారా?"
రాజకీయ అంశాల ప్రస్తావన రాగా సీఎం తనదైన శైలిలో స్పందించారు. "రావణుడు ఉంటేనే రాముడి గొప్పతనం తెలుస్తుంది. రావణుడి కంటే మంచి పనులు చేసేవాడే రాముడు."కేసీఆర్ రావణుడా? అన్న ప్రశ్నకు.. "అందులో సందేహం ఏముంది?" అని బదులిస్తూనే, ఆయనను సొంత బావాబావమరుదులే ఇంట్లో నిర్బంధించారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## సైనికులతో 'రెండు యుద్ధాలు' చేయించకండి

**లేహ్ మార్చి 30:** దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడే సైనికులు, తమ చట్టపరమైన హక్కుల కోసం స్వదేశంలో న్యాయపోరాటం చేయాల్సి రావడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ విచారం వ్యక్తం చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన లేహ్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సైనికుల సంక్షేమం మరియు వారికి అందాల్సిన న్యాయ సదుపాయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఒకేసారి రెండు యుద్ధాలు.. దేశానికి తగదు!**

సైనికులు సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం ఒక యుద్ధం చేస్తుంటే, తమ సొంత హక్కుల కోసం న్యాయస్థానాల్లో మరో యుద్ధం చేయాల్సి వస్తోందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "సైనికులను వారి చట్టపరమైన హక్కుల కోసం సరిహద్దుల్లో ఒకటి, స్వదేశంలో మరొకటి.. ఇలా ఒకేసారి రెండు యుద్ధాలు చేసేలా దేశం బలవంతం చేయకూడదు" అని ఆయన స్పష్టం చేశారు.

**మెరుగైన న్యాయ సదుపాయాల ఆవశ్యకత**

దేశం కోసం ప్రాణాలకు సైతం తెగించి పోరాడే సైనికులకు సులభంగా మరియు వేగంగా న్యాయం అందాలని ఆయన పిలుపునిచ్చారు. సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అని, వారి సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని అభిప్రాయపడ్డారు.

**లేహ్ వేదికగా సందేశం:** భారతదేశ రక్షణలో అత్యంత కీలకమైన లడఖ్ ప్రాంతంలోని లేహ్‌లో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో పనిచేసే సైనికులకు సామాజికంగా, చట్టపరంగా పూర్తి మద్దతు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## హింస నుంచి వికాసం వైపు

**న్యూఢిల్లీ/గువహటి మార్చి 30**: అసోం రాష్ట్రం ఒకప్పుడు దశాబ్దాల పాటు హింస, అస్థిరతతో కొట్టుమిట్టాడిందని, కానీ గత పదేళ్లలో బీజేపీ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం ఆ పరిస్థితులను పూర్తిగా మార్చివేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం (మార్చి 30, 2026) నాడు జరిగిన 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్' సంవాద కార్యక్రమంలో భాగంగా ఆయన అస్సాం బూత్ కార్యకర్తలతో వర్చువల్‌గా ముచ్చటించారు. అసోం అసెంబ్లీకి ఏప్రిల్ 9న జరగనున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**12 శాంతి ఒప్పందాలు.. నూతన ఆత్మవిశ్వాసం**

గతంలో అసోం హింసతో అల్లకల్లోలంగా ఉండేదని, కానీ ఇప్పుడు రాష్ట్రం నూతన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో వివిధ సంస్థలతో 12 శాంతి ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా శాశ్వత స్థిరత్వం తీసుకొచ్చామని తెలిపారు.ఏ రాష్ట్ర అభివృద్ధికైనా 'శాంతి' అనేది ప్రాథమిక అవసరమని, పదేళ్లలో నిజాయితీగా అమలు చేసిన విధానాల వల్లే అసోం నేడు ప్రశాంతంగా ఉందని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ 'కాగితపు' ఒప్పందాలపై విమర్శలు**

మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుపై ప్రధాని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ హయాంలో కుదిరిన ఒప్పందాలు కేవలం వార్తల్లో నిలిచేందుకే ఉండేవని, అవి ఆచరణలో ఎప్పుడూ విఫలమయ్యాయని విమర్శించారు.బోడో సమస్య విషయంలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలో నిజాయితీగా అమలు చేసిందని చెప్పారు.

**యువతకు హెచ్చరిక: 'చిన్న తప్పిదం రాష్ట్రాన్ని వెనక్కి నెడుతుంది'**

తొలిసారి ఓటు వేయనున్న యువతకు గత పాలకుల 'దుష్పరిపాలన'ను గుర్తు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఒక్క చిన్న పొరపాటు జరిగినా రాష్ట్రం మళ్లీ అశాంతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టే (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రూపొందించిన నకిలీ వీడియోల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.

**హ్యాట్రిక్ విజయం దిశగా అడుగులు**

అసోం సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అసోంలో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపడుతుందని, ఇందుకోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు.

## గ్యాస్ 'నల్ల' దందా..

**వరంగల్, మార్చి 30:** ఓ పక్క పెరుగుతున్న ఎండలు, మరోపక్క అడుగంటిన గ్యాస్ సరఫరా.. వరంగల్ జిల్లాలో సామాన్య వినియోగదారుడు చుక్కలు చూస్తున్నాడు. సకాలంలో అందాల్సిన గ్యాస్ సిలిండర్లు అక్రమ మార్గంలో నల్లబజారుకు తరలుతుండటంతో సామాన్యుడి వంటిల్లు చిన్నబోతోంది. గ్యాస్ ఏజెన్సీల ఇష్టారాజ్యం, అధికారుల నామమాత్రపు తనిఖీలు వెరసి జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

**ధరల దెబ్బ.. జేబుకు చిల్లు!**

మార్కెట్‌లో గృహ వినియోగ సిలిండర్ ధర రూ. 984 ఉండగా, అక్రమ వ్యాపారులు దానిని ఏకంగా రూ. 2,000 వరకు విక్రయిస్తున్నారు. అలాగే రూ. 2,166 విలువైన వాణిజ్య (కమర్షియల్) సిలిండర్‌ను రూ. 3,000 కు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అత్యవసర సమయంలో గ్యాస్ లేక ఇబ్బంది పడే ప్రజల అవసరాన్ని అక్రమార్కులు పెట్టుబడిగా మార్చుకుంటున్నారు.

**బుకింగ్ చేసినా.. డెలివరీ 'సున్నా'!**

గ్యాస్ బుక్ చేసిన 48 గంటల్లో అందాల్సిన సిలిండర్, 15 రోజులు గడిచినా ఇంటికి చేరడం లేదు.
కేసు 1: ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఓ వినియోగదారుడు మార్చి 17న బుక్ చేసినా, 12 రోజులు గడిచినా సిలిండర్ రాలేదు. ఏజెన్సీకి గానీ, పౌర సరఫరాల శాఖకు గానీ ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.
కేసు 2: రెడ్డి కాలనీలో మార్చి 5న బుక్ చేసిన వినియోగదారుడికి 18న డెలివరీ అయినట్లు మెసేజ్ వచ్చింది. కానీ వాస్తవానికి సిలిండర్ అందలేదు. ఆ సిలిండర్‌ను ఏజెన్సీ నిర్వాహకులు మరొకరికి అధిక ధరకు అమ్ముకున్నట్లు స్పష్టమవుతోంది.

**ఏజెన్సీల నిర్లక్ష్యం.. అధికారుల మౌనం**

నగరంలోని పలు ఏజెన్సీలకు సామర్థ్యానికి మించి కనెక్షన్లు ఉండటంతో నిర్వహణలో లోపాలు తలెత్తుతున్నాయి. వినియోగదారుల నుంచి కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నా, పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు. తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నా, అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
పరిష్కార మార్గాలు ఇవే..
అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి:
పారదర్శకత: బుకింగ్ నుంచి డెలివరీ వరకు ప్రతి అడుగులో వినియోగదారుడికి స్పష్టమైన సమాచారం అందాలి.
కఠిన చర్యలు: నిబంధనలు ఉల్లంఘించే ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేసి, అక్రమ నిల్వదారులపై కేసులు నమోదు చేయాలి.
త్వరిత స్పందన: గ్యాస్ అందడం లేదని ఫిర్యాదు చేస్తే 24 గంటల్లో పరిష్కరించేలా హెల్ప్ లైన్ వ్యవస్థను బలోపేతం చేయాలి.
వరంగల్‌లో గ్యాస్ కష్టాలు సామాన్యుడి జీవన భారాన్ని పెంచుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, ఈ 'గ్యాస్ మాఫియా'పై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తెలంగాణ వీరులకు అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదు!

**హైదరాబాద్, మార్చి 30:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఆమె తన సొంత ప్రభుత్వంపైనే విమర్శనాస్త్రాలు సంధించారు. "నాడు ఉద్యమకారులు వీధుల్లోకి వచ్చి పోరాటం చేయకపోతే.. నేడు ఈ కుర్చీల్లో ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండేవారా?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు.

**ఎన్నికల హామీలు ఏమయ్యాయి?**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను విజయశాంతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఆ హామీల అమలులో జాప్యం జరగడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా రూ. 25 వేల చొప్పున పింఛన్ ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారులను గౌరవిస్తూ ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు.

**కేసుల ఎత్తివేతపై జాప్యంపై అసహనం**

తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు, ఉద్యమకారులపై నమోదైన పోలీసు కేసులను ఎత్తివేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటను విజయశాంతి ప్రస్తావించారు. ఇప్పటికీ చాలా మంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, ఆ కేసులన్నింటినీ వెంటనే బేషరతుగా ఎత్తివేయాలని ఆమె పట్టుబట్టారు.

**నిర్లక్ష్యం చేస్తే చరిత్ర క్షమించదు!**

ఉద్యమకారుల త్యాగాలను గుర్తించడం ప్రభుత్వంపై ఉన్న కనీస బాధ్యత అని విజయశాంతి స్పష్టం చేశారు. "పదవుల కంటే ముందు ఉద్యమకారుల త్యాగాలు మిన్న. వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక విధి. ఒకవేళ వారిని నిర్లక్ష్యం చేస్తే, అది చరిత్రలో ఒక పెద్ద లి'చారిత్రక తప్పిదం'లిగా మిగిలిపోతుంది" అని ఆమె హెచ్చరించారు.

**పునరావాసం కల్పించాల్సిందే..**

తెలంగాణ కోసం సర్వం ధారపోసిన కుటుంబాలకు తగిన గౌరవంతో పాటు, సరైన పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆమె సున్నితమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

## పొంగులేటి 'భూ' దాహం..

హైదరాబాద్ మార్చి 30 రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఆయన కుమారుడు హర్షారెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గండిపేట మండలం వట్టినాగులపల్లిలో 60 ఏళ్లుగా నివాసముంటున్న సతీష్ షా కుటుంబానికి చెందిన రూ. 1,400 కోట్ల విలువైన భూమిని మంత్రి తండ్రీకొడుకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించి, వారికి పార్టీ తరపున పూర్తి భరోసా ఇచ్చారు.

**బెదిరింపులు.. గోశాల కూల్చివేత.. రాత్రంతా నిర్బంధం!**

భూమిని డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి పొంగులేటి స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి బెదిరించారని కేటీఆర్ వివరించారు. మంత్రి కుమారుడు హర్షారెడ్డి, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ గుండాలతో కలిసి నంబర్ ప్లేట్లు లేని జేసీబీలతో వచ్చి బాధితుల గోశాలను, కిలోమీటర్ మేర ఉన్న కాంపౌండ్ వాల్‌ను ధ్వంసం చేశారని మండిపడ్డారు.అడ్డువచ్చిన సతీష్ షా కుటుంబ సభ్యులను సజీవంగా పాతిపెడతామని బెదిరించి, రాత్రంతా వారిని నిలబెట్టి భయభ్రాంతులకు గురిచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులపై ఒత్తిడి.. నిజాయితీపరులపై వేటు**

ఈ భూదందాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికారులపై మంత్రి కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 100 కోట్ల లంచం కేసులో పట్టుబడ్డ ఏడీ శ్రీనివాసులు అనే అధికారితో దొంగ సర్వే చేయించి బాధితులను వేధిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను వెంటనే బదిలీ చేయించడం వెనుక మంత్రి హస్తం ఉందని విమర్శించారు.

**సీఎం రేవంత్ - పొంగులేటి మధ్య 'వ్యాపార' బంధం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధం కారణంగానే ఈ అరాచకాలు సాగుతున్నాయని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఔటర్ రింగ్ రోడ్డు అటు, ఇటు భూములను కబ్జా చేస్తూ మంత్రి పొంగులేటి సామాన్యులను వేధిస్తున్నారని, వీరికి ముఖ్యమంత్రి అండదండలు ఉన్నాయని ఆరోపించారు.

**ధరణి పేరుతో 50% వాటా డిమాండ్!**

కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో నిషిద్ధ జాబితాను పెంచి, ప్రజల నుంచి 50 శాతం భూమిని వాటాగా డిమాండ్ చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. "ఇలాంటి అన్యాయాలకు గురైన వారు ఎవరైనా ఉంటే ధైర్యంగా తెలంగాణ భవన్‌కు రండి. మీకు న్యాయపరంగా, రాజకీయంగా బీఆర్ఎస్ అండగా ఉంటుంది" అని కేటీఆర్ భరోసా ఇచ్చారు.
ముఖ్య డిమాండ్లు:
భూకబ్జాలకు పాల్పడుతున్న మంత్రి పొంగులేటిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి.
అక్రమ క్రషర్లు, మైనింగ్‌పై కఠిన విచారణ జరిపించాలి.
బాధితులకు రక్షణ కల్పించి, వారి భూమిని వారికి దక్కేలా చూడాలి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

## కేరళలో 'కమ్యూనిస్ట్ - కమల' దోస్తీ..

**పత్తనంతిట్ట మార్చి 30:** కేరళ గడ్డపై ఎన్నికల రాజకీయం సెగలు రేపుతోంది. ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికార ఎల్‌డీఎఫ్ (వాణఫ్ఱీ) మరియు కేంద్రంలోని బీజేపీల మధ్య ఉన్న 'ముసుగు ఒప్పందాన్ని' ఎండగట్టారు. పత్తనంతిట్ట, అదూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ.. రాబోయే పోరు కేవలం యూడీఎఫ్ వర్సెస్ ఎల్‌డీఎఫ్ కాదని, ఇది యూడీఎఫ్ వర్సెస్ 'బీజేపీ-ఎల్‌డీఎఫ్ కూటమి' మధ్య జరుగుతున్న యుద్ధమని అభివర్ణించారు.

**శబరిమల బంగారం మాయం.. ప్రధానికి గుర్తులేదా?**

ఎక్కడికి వెళ్లినా హిందూ ధర్మం, ఆలయాల గురించి గంటల తరబడి ప్రసంగించే ప్రధాని మోదీ, కేరళ పర్యటనలో శబరిమల అంశాన్ని ఎందుకు విస్మరించారని రాహుల్ ప్రశ్నించారు. "అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ఎల్‌డీఎఫ్ నేతలు కిలోల కొద్దీ బంగారాన్ని దోచుకెళ్లి, ఆ చోట ఇత్తడిని నింపారు. ఈ దారుణంపై ప్రధాని పల్లెత్తు మాట కూడా ఎందుకు అనడం లేదు? ఎల్‌డీఎఫ్‌కు నష్టం జరగకూడదనే మోదీ మౌనంగా ఉన్నారా?" అని నిలదీశారు.

**నన్ను విచారించిన వారు పినరయి విజయన్‌ను ఎందుకు వదిలేశారు?**

బీజేపీని ఎదిరించే వారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం కేంద్రానికి అలవాటని, కానీ కేరళ సీఎం విషయంలో ఆ సూత్రం పనిచేయడం లేదని రాహుల్ మండిపడ్డారు. "బీజేపీతో పోరాడుతున్నందుకు నాపై 36 కేసులు పెట్టారు, ఈడీ నన్ను 55 గంటల పాటు వేధించింది. కానీ, అవినీతి ఆరోపణలు ఉన్నా సీఎం పినరయి విజయన్‌పై ఎందుకు చర్యలు లేవు? ఎందుకంటే వారిద్దరూ ఒక్కటే! మోదీని డొనాల్డ్ ట్రంప్ నియంత్రిస్తుంటే, కేరళ సీఎంను మోదీ నియంత్రిస్తున్నారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ఎల్‌డీఎఫ్.. 'కమ్యూనిస్ట్' కాదు 'కార్పొరేట్' పార్టీ!**

లెఫ్ట్ ఫ్రంట్ తన సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చిందని రాహుల్ ధ్వజమెత్తారు. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం పేదల కోసం కాకుండా కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తోందని, వారి నిధులతోనే నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రంపై రూ. 6 లక్షల కోట్ల అప్పు భారం వేసి, సామాన్యుడిని అప్పులపాలు చేశారని విమర్శించారు.

**యూడీఎఫ్ అధికారంలోకి వస్తే 'న్యాయం' ఖాయం**

రాబోయే ఎన్నికల్లో కేరళ ప్రజలు ఈ 'అపవిత్ర కలయిక'కు చరమగీతం పాడుతారని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన వెంటనే శబరిమల ఆలయ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను జైలుకు పంపుతామని, అలాగే సంక్షేమ పెన్షన్లను రూ. 3,000 కు పెంచుతామని హామీ ఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరు మార్చి 30** చిత్తూరు జిల్లా ప్రజలు పెరుగుతున్న "డిజిటల్ అరెస్ట్" మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించే భాగంగా ఆయన ఈ హెచ్చరికలు జారీ చేశారు.నేటి డిజిటల్ యుగంలో నేరస్తులు కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా పోలీస్, సీబీఐ, ఈడీ అధికారులుగా నటిస్తూ భయపెట్టి డబ్బులు దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. "మీపై కేసు ఉంది", "మీ ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అక్రమంగా ఉపయోగించబడింది" వంటి అబద్ధాలతో వీడియో కాల్స్, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా బాధితులను సంప్రదిస్తున్నారని చెప్పారు.ఈ మోసాల్లో భాగంగా బాధితులను గంటల పాటు ఆన్‌లైన్‌లో ఉంచి, బయటకు వెళ్లనీయకుండా భయపెట్టి, వారి వ్యక్తిగత వివరాలు సేకరించి చివరకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నారని వివరించారు.పోలీసులు లేదా దర్యాప్తు సంస్థలు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయవని స్పష్టం చేసిన ఎస్పీ, అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వెంటనే మోసంగా గుర్తించాలని సూచించారు. భయపెట్టే కాల్స్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా కుటుంబ సభ్యులు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు.అలాగే బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, అధికారులుగా పరిచయం చేసుకున్న వారిని పోలీస్ స్టేషన్‌లో ధృవీకరించాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ డబ్బులు ఆన్‌లైన్‌లో పంపవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు."సైబర్ నేరాలు కొత్త రూపాల్లో వస్తున్నాయి. అప్రమత్తతే రక్షణ. ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలి" అని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# గూడెం బ్రదర్స్ 'కలెక్షన్ ఏజెంట్' హరీష్ రావా? : కాటా శ్రీనివాస్ గౌడ్ నిప్పులు

వందల కోట్ల మైనింగ్ దోపిడీ చిన్న పొరపాటా?

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అక్రమాలపై 'సిట్' వేయాలి.

అసెంబ్లీ సాక్షిగా స్కామర్లకు వత్తాసు పలకడం దురదృష్టకరం.

పదేళ్లలో వేల కోట్ల ఆస్తులు.. కిలోల కొద్దీ బంగారం ఎలా వచ్చాయి?

**పటాన్‌చెరు మార్చి : 30(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డిల అక్రమ మైనింగ్, భూకబ్జాలపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు, గూడెం బ్రదర్స్ మధ్య ఉన్న 'వాటా' బంధాన్ని నిలదీశారు.

**హరీష్ రావుకు సిగ్గుందా?**

వందల కోట్ల రూపాయల మైనింగ్ దోపిడీని అసెంబ్లీ వేదికగా 'చిన్న తప్పు' అని సంబోధించడం హరీష్ రావు దిగజారుడుతనానికి నిదర్శనమని కాటా విమర్శించారు. "హరీష్ రావు నిజాయితీపరుడైతే, ఈ మైనింగ్ కుంభకోణంపై సీబీ-సీఐడీ ఎంక్వైరీ వేయించాలని డిమాండ్ చేయాలి. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజల సమస్యల గురించి మాట్లాడాల్సింది పోయి, స్కామర్లు, కబ్జాదారులకు వత్తాసు పలకడం దురదృష్టకరం" అని మండిపడ్డారు.

**అక్రమాల చిట్టా ఇదే..**

మైనింగ్ మాఫియా: లక్డారంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని గతంలో అధికారులే క్లోజర్ లెటర్ ఇచ్చినా, 38 క్రషర్లు అనుమతులు లేకుండా మైనింగ్ చేస్తున్నా అప్పుడు మంత్రిగా ఉన్న హరీష్ రావు ఎందుకు మౌనంగా ఉన్నారు? మీ వాటా ఎంతో ప్రజలకు చెప్పాలి.

భూకబ్జాలు: సర్వే నంబర్ 62లో ప్రభుత్వ భూమి స్కాం, ఖాజీపల్లి-కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ భూమిలో రూ. 90 కోట్ల కుంభకోణంపై విచారణ జరగాలి.

దౌర్జన్యాలు: పాటి లోని ఆనంద్ నగర్ ప్లాట్ల ఓనర్లపై ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి చేసిన దౌర్జన్యాన్ని హైడ్రా అడ్డుకుందని గుర్తు చేశారు.

రైతుల దోపిడీ: పాసుపుస్తకాలు ఇప్పిస్తామని నమ్మించి 117 మంది రైతుల దగ్గర ఎమ్మెల్యే అనుచరులు అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు.

**జైల్లో ఉండాల్సిన వారు అసెంబ్లీలో ఉన్నారా?**

"2014లో మహిపాల్ రెడ్డి ఆస్తులు ఎంత? 2026 నాటికి ఆయన సంపాదించిన వేల కోట్ల ఆస్తులు, కిలోల కొద్దీ బంగారం ఎక్కడి నుండి వచ్చాయి?" అని కాటా ప్రశ్నించారు. దేశంలో ఏ ఎమ్మెల్యే దగ్గర లేని విధంగా లక్ష గజాల డాక్యుమెంట్లు ఈడీ అటాచ్ చేసిందంటేనే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. చేసిన అక్రమాలకు గూడెం బ్రదర్స్, వారికి మద్దతు ఇస్తున్న హరీష్ రావు ఇళ్లలో కాదు, జైళ్లలో ఉండాలని ఘాటుగా విమర్శించారు.

**సిట్ వేయాల్సిందే!**

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన ఆస్తులను కాపాడుకోవడానికి ఊసరవెల్లిలా అవతారాలు ఎత్తుతారని, ఇలాంటి పార్టీ ఫిరాయింపుదారుడిపై తక్షణమే 'సిట్' వేసి విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సొంత చెల్లెలు కవిత జైల్లో ఉన్నప్పుడు స్పందించని హరీష్ రావు, మధుసూదన్ రెడ్డి వంటి దొంగల కోసం ఎందుకు ఆరాటపడుతున్నారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.





# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి

## గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన

## సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ

**పటాన్ చెరు మార్చి 30(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్ క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా సైబర్ క్రైమ్. గవర్నమెంట్. ఇన్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్ వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈ-మెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్పార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.





# రేణిగుంట మండలం తాతయ్య కాలువ గ్రామంలో విషాదం...

**రేణిగుంట మార్చి 30.** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తాతయ్య కాలువ హరిజనవాడ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జి. అనిల్ (24) అనే యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని పెదనాన్న జి. మునెయ్య తెలిపిన వివరాల ప్రకారం, అనిల్ తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించడంతో పెదనాన్న వద్దే పెరిగి పెద్దయ్యాడు. అనిల్ ఎలక్ట్రీషియన్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు.?అయితే, అనిల్‌కు మద్యం సేవించే అలవాటు ఉందని, మద్యం మత్తులో ఉన్న సమయంలో తన తల్లిదండ్రులు లేరనే బాధతో మనస్తాపం చెందుతూ తరచూ చనిపోతానని చెబుతుండేవాడని



కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ నెల 29వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో భోజనం చేసి బయటకు వెళ్లిన అనిల్, జీవితంపై విరక్తి చెంది గ్రామ సమీపంలోని ఒక పంపుసెట్టు వద్ద ఉన్న కానుక చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న గాజులమండ్యం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోపాలపురం నుండి కొండగట్టుకు పాదయాత్ర

**చేగుంట మార్చి 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం గోపాల్ పురం గ్రామం నుండి కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు



చేగుంట మండల మాజీ వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం స్వామి తెలిపారు. ఆయనతో పాటు 16 మంది మాల ధరించి హనుమాన్ జయంతి వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్ర పూర్తి చేయాలని సంకల్పంతో పాదయాత్ర చేపట్టినట్లు చేగుంట మాజీ వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం స్వామి హనుమాన్ మాలదారులు తెలిపారు.

# పటాన్‌చెరులో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఎంఆర్ఓకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**పటాన్‌చెరు మార్చి :30(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పరిధిలోని పోచారం గ్రామ సర్వే నెంబర్ 62లో జరుగుతున్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 42 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా ఇళ్లు, ఇతర నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఎంఆర్ఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 62తో పాటు నక్షా బాట పోచారం గ్రామం, రామేశ్వరబండ, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 453 మధ్య ఉన్న పొనదిని సమగ్రంగా సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాల వల్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని పేర్కొంటూ, తక్షణమే అధికారులు స్పందించి హద్దులు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు చట్టవిరుద్ధంగా ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**రేణిగుంట మార్చ్ 30.** శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వందలాది మంది కార్యకర్తల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం, పార్టీ కార్యాలయం వద్ద పసుపు జెండాను ఆవిష్కరించారు.?మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కాలం నుండి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పాతతరం కార్యకర్తలతో ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ఆత్మీయంగా ముచ్చటించారు. పార్టీ జెండా పట్టుకుని నాటి నుండి నేటి వరకు పార్టీ కష్టసుఖాల్లో తోడుగా ఉన్న కార్యకర్తల కృషి మరువలేనిదని ఆయన కొనియాడారు. అనంతరం విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి జరిగిన జూమ్ సమావేశం ద్వారా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మరియు పల్లా శ్రీనివాసరావు ప్రసంగాలను కార్యకర్తలందరూ కలిసి వీక్షించారు. వారి సందేశం కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.?ఈ వేడుకల్లో భాగంగా రేణిగుంట మండలం నుండి విచ్చేసిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నవాబ్, డి. పుష్పనాథం, నెల్లూరు సుబ్రమణ్యం మరియు ఇతర నాయకులను, కార్యకర్తలను సుధీర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాం నుండి పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించుకున్నారు. దశాబ్దాలుగా పార్టీని వెన్నంటి ఉన్న సీనియర్లతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
మంగళవారం 31-03-2026

# కడపలో ఘనంగా టిడ్కో గృహపట్టాల పంపిణీ




**కడప,మార్చి 30** కడప నగరంలోని లక్ష్మీ నగర్‌లో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ పాల్గొని పట్టాలను పంపిణీ చేశారు.మంత్రితో పాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన టిడ్కో ఇళ్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసి పేదలకు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలిపారు. లబ్ధిదారులు అందరూ తమ స్వంత ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి,ఎమ్మెల్యే లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులంతా ఐక్యంగా ఉండాలి

## సింగమాల వెంకటేశ్వర్లు

**బద్వేలు, మార్చి 30:** అనంతపురం లో రాయలసీమ వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్



ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు. అలెగ్జాండర్ హోటల్లో సోమవారం రాయలసీమ ఎనిమిది జిల్లాల ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కార్యవర్గం మరియు అధ్యక్షులు కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులు ఐక్యత గా ఉండాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన కర్తవమని పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఇప్పటికే రెండు సంవత్సరాలు అయినా ఒక పథకాన్ని పూర్తిగా అమలుపరచలేదని, సూపర్ సిక్స్ మొత్తం ఫెయిల్ అయిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు పాల్గొన్నారు.

# బాబును కాపాడేందుకు తల్లిదండ్రుల తప్రత్యం...

## ఐసియూలో నెలల పాప కన్నీటి రోదన.....

## దాతలు ఆదుకోవాలని

## తల్లిదండ్రుల ఎదురుచూపులు

**ఉదయగిరి,** ఉదయగిరిలో రెక్కడితే గాని డొక్కాడని కృష్ణం పల్లి గ్రామానికి చెందిన కనుమూరి శశిరేఖ భర్త సాల్మన్ ఎస్ సి కాలనీ లో అనందజీవితంలో కానీటి గాథ ఛాయలు అమలుకొన్నాయి ఏడు నెలలకే బాబు 700 గ్రాములతో కొట్టడంతో తల్లికి పుత్ర శ్లోకం మిగిలింది వైద్యం నిమిత్తం నెల్లూరు ప్రైమ్



హాస్పిటల్ ఇప్పటికే నాలుగు లక్షల 50 వేలు ఖర్చు చేశారని చేసేందుకు ఆ తల్లిదండ్రుల శక్తి సరిపోక దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. తల్లిదండ్రుల ఆవేదన ఇప్పటికే ముగ్గురు శిష్యులకు జన్మను ఇచ్చామని ఇంతవరకు ఎవరు బ్రతకలేదని ఏడు నెలలకే ఈ పుట్టిన ఈ భావన బ్రతికించేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ అధిక మొత్తంలో వడ్డీతో నగదును తీసుకువచ్చి మెరుగైన వైద్యం అందించామని ఇకపై నుండి నెల రోజులు ఆస్పత్రిలో బాబుకు చికిత్స అందాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు అన్నారు. దాతలు మా కన్నీటి గాథను విని ప్రాణాలతో కొట్టుమిట్టలాడుతున్న బాబును రక్షించాలని తల్లిదండ్రులు కన్నీటి గాథతో ప్రాధేయ పడుతున్నారు. తల్లిదండ్రుల ఆవేదన గుర్తించిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు కల్లూరి రాజారెడ్డి తక్షణ ఆర్థిక సహాయంగా ఐదువేల నగదును తల్లిదండ్రులకు అందజేశారు.

# సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..



**తిరుపతి మార్చి, 30 :** నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామూహిక గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బి.తాతయ్య బాబు, ఏపీ టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా, ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు రెండున్నర లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయన్నారు. మూడు నెలల క్రితం విజయవంతంగా నిర్వహించిన మూడు లక్షల గృహప్రవేశాల తర్వాత, మరోసారి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపట్టడం ప్రభుత్వం సంకల్ప బలం, ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లను ప్రజలకు తెలియజేశారు. 2019--24 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా చెల్లించడం, కాంట్రాక్టర్లకు బకాయిలు పేరుకుపోవడం, విద్యా సంస్థలు మరియు ఆసుపత్రులకు చెల్లింపులు నిలిచిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా కనిపించాయన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి మరియు పునర్నిర్మాణం కోసం విశ్వాసంతో ప్రస్తుత నాయకత్వానికి చారిత్రాత్మకమైన మద్దతు ఇచ్చారన్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడంతో పాటు, సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ గృహప్రవేశాల కార్యక్రమం, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడంలో కీలక అడుగుగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ.. టిడ్కో గృహ నిర్మాణాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా 2014--19 కాలంలో ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల నేపథ్యాన్ని, అమలు విధానాన్ని మరియు తరువాత ఏర్పడిన పరిస్థితులను వివరించారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో పేదలకు నాణ్యమైన, దీర్ఘకాలం నిలబడే ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. దేశ విదేశాలలో గృహ నిర్మాణ నమూనాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో సుమారు 7 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, గృహాల పరిమాణాలను 300, 365, 430 చదరపు అడుగులుగా మూడు రకాలుగా రూపకల్పన చేశారన్నారు. మహిళలు స్వయంగా ముందుకు వచ్చి పెద్ద ఇళ్లు కావాలని కోరుకోవడంతో ఈ మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ గృహాలను ఆధునిక షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించామని, ఇది సాధారణంగా ఎత్తైన భవనాలకు ఉపయోగించే సాంకేతికత అని మంత్రి వివరించారు. ఈ టెక్నాలజీ ద్వారా నిర్మించిన ఇళ్లు దీర్ఘకాలం నిలబడటంతో పాటు భద్రతా ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని చెప్పారు. గృహాల్లో కల్పించిన సదుపాయాల గురించి మాట్లాడుతూ ఏ -గ్రేడ్ టైల్స్, టేకు చెక్కతో ప్రధాన ద్వారం, హై క్వాలిటీ విండోలు, గ్రానైట్ వంటగది ప్లాట్‌ఫామ్, స్టెయిన్లెస్ స్టీల్ సింక్, కబోర్డ్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ , సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ , తాగునీరు, విద్యుత్ సదుపాయాలు అదేవిధంగా, ఈ గృహాలను కేవలం ఇళ్లుగా కాకుండా పూర్తి స్థాయి గేటెడ్ కమ్యూనిటీలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. పార్కులు, జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ సదుపాయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీలు వంటి సామాజిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. తరువాతి కాలంలో ప్రాజెక్టు పరిమాణం తగ్గించబడటం తో పాటు అనేక ఇళ్లు పూర్తి కాలేదని మంత్రి గారు విమర్శించారు. బ్యాంక్ లోన్ల విషయంలో కూడా సమస్యలు తలెత్తి, లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత తీసుకొని, బాధితుల తరపున సుమారు ?140 కోట్లు బ్యాంకులకు చెల్లించి, వారి ఖాతాలను సరిచేసినట్లు వెల్లడించారు. అదనంగా, అడ్వాన్స్ చెల్లించిన 83,865 మంది లబ్ధిదారుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.చివరగా, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గృహ నిర్మాణ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో పదివేలకు పైగా టిడ్కో గృహాలను రూ. 735 కోట్ల నిర్మాణం వ్యయంతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నేడు నాయుడుపేట నందు 2,064 టిడ్కో గృహాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బెనెఫిషరీ లేడ్ కన్స్ట్రక్షన్ పథకం కింద జిల్లాలో 16 వేల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గంలో 4,260 ఇళ్ళు నిర్మాణం పూర్తి చేశామని వీటిని కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పాల్గొంటున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తిరుపతి జిల్లా ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనిషి కలలకు ఇల్లు పునాది వంటిదని ఆ పునాది బలంగా ఉంటేనే భవిష్యత్తు బలంగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాల్గొనడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో పదివేలకు పైగా టిడ్కో గృహాలను రూ. 735 కోట్ల నిర్మాణం వ్యయంతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నేడు నాయుడుపేట నందు 2064 టిడ్కో గృహాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బెనెఫిషరీ లేడ్ కన్స్ట్రక్షన్ పథకం కింద జిల్లాలో 16 వేల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గంలో 4260 ఇళ్ళు నిర్మాణం పూర్తి చేశామని వీటిని కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పాల్గొంటున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తిరుపతి జిల్లా ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాయుడుపేట ప్రాంతంలో టిడ్కో ( గృహాల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింద న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు గృహాలను అందజేశారన్నారు. 2014-19 కాలంలో నిరుపేదల కోసం టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభమైందని, అయితే గత ప్రభుత్వం ఈ ఇళ్లను పూర్తి చేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేగంగా చర్యలు తీసుకొని, 34 ఎకరాల విస్తీర్ణంలో 2060 టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి, ముఖ్యంగా మహిళలకు ఒక భావోద్వేగ అంశమని, ముఖ్యమంత్రి కేవలం ఇళ్ల తలుపులే కాకుండా ప్రజల ఆశల తలుపులను కూడా తెరిచారని కొనియాడారు. అదేవిధంగా, ఉచిత ఇసుక విధానం వల్ల పేదలు సులభంగా ఇళ్ల నిర్మాణం చేపట్టగలుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి ఒక పెద్ద కొడుకులా బాధ్యత తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంకా, టాటా గ్రూప్ సంస్థ దేశానికి ఎంత విశ్వసనీయతను సంపాదించుకుందో, అదే విధంగా ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక నమ్మకమైన నాయకుడిగా, బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని అన్నారు.నాయుడుపేటలో నిర్వహించిన గృహాల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల స్పందనలి .. మహిళా... మహిళా లబ్ధిదారురాలు తన అనుభవాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఆమె మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. 2018లోనే సొంత ఇల్లు మంజూరైనప్పటికీ, గత ప్రభుత్వ కాలంలో అది తమకు అందలేదని పేర్కొన్నారు. చాలా ఏళ్ల నిరీక్షణ తర్వాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తనకు సొంత ఇంటి కల నెరవేరడం పట్ల అపార ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని భావోద్వేగంతో తెలిపారు. ఈ గృహాల పంపిణీ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతుండడం గమనార్హం.ఈ కార్యక్రమంలో గృహ లబ్ధిదారులు షేక్ మస్తానీ, గండవరం రాజమ్మ, షేక్ దిల్షద్ , కడివేటి ఆదిలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, సులూరుపేట ఆర్డీవో దేవేంద్ర రెడ్డి, తాసిల్దార్లు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమలో గృహప్రవేశాల సందడి.. లబ్ధిదారుల్లో ఆనందం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొనడం
- పీఎంఏవై కింద ఇళ్ల పంపిణీ
- సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి లక్ష్యం

**గుంటూరు, మార్చి 30 ;-** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. 24వ డివిజన్ శివరామ్ నగర్‌లో పీఎంఏవై పథకం కింద నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సొంత ఇల్లు ప్రతి సామాన్యుడి కల అని, అది ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. పీఎంఏవై పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదలకు గృహ సౌకర్యం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అర్బన్ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అన్నారు.గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల పంపిణీ ఆలస్యమైందని, పూర్తయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందించలేదని విమర్శించారు. వాటి మరమ్మతుల కోసం భారీగా ఖర్చు చేయాల్సి వచ్చిందని, లబ్ధిదారులపై ఆర్థిక భారం పడిందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తోందని, ఇది సుపరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి స్పష్టమైన వివరాలతో ఇళ్లను అందజేస్తున్నామని చెప్పారు.గుంటూరు పశ్చిమలో వెంగళాయపాలెం ఫేజ్-2 కింద 832 ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతాల్లో ఇల్లు లేని ప్రజలకు స్థిర నివాసం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.-10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..